క్లుప్తంగా

8న అరుణాచలానికి ప్రత్యేక బస్సు సర్వీసులు

పీలేరురూరల్ : శ్రావణమాసం పౌర్ణమిని పురస్కరించుకుని ఈ నెల 8న శుక్రవారం పీలేరు నుంచి అరుణాచలంకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డీఎ బి. నిర్మల తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పీలేరు ప్రాంత భక్తుల సౌకర్యార్థం రద్దీని బట్టి 5 నుంచి 10 బస్సు సర్వీసులు నడపడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సీటు రిజర్వేషన్ కోసం 9441774743 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఎఫ్ఏసీ ఎంపీడీఓగా మస్తాన్‌వలి

మదనపల్లె రూరల్ : మండల ఎఫ్ఏసీ ఎంపీడీఓగా మస్తాన్‌వలిని నియమిస్తూ చిత్తూరు జెడ్పీ సీఈఓ వి.రవికుమార్‌నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. మదనపల్లె ఎంపీడీఓ తాజ్ మస్రూర్ జూలై 28 నుంచి ఆగస్టు 26 వరకు 30 రోజుల పాటు శ్రీ కాళహస్తిలో జరిగే శిక్షణ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు రిలీవ్ అయ్యారు. దీంతో ఆయన స్థానంలో డిప్యూటీ ఎంపీడీఓ ఎస్.అబ్దుల్‌షుకుర్‌కు ఎఫ్ఏసీ బాధ్యతలు అప్పగించారు. ఆయన విధులు నిర్వహించేందుకు విముఖత చూపడంతో ఎంపీడీఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఎస్.మస్తాన్‌వలికి ఎఫ్ఏసీ ఎంపీడీఓగా నియమిస్తూ జెడ్పీ సీఈఓ ఉత్తర్వులు ఇచ్చారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

తంబళ్లపల్లె : మండలంలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ పిలుపునిచ్చారు. మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈనెల 10వతేదీ రాయచోటికి వస్తున్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణ, నాయకులు భాస్కర్‌రెడ్డి,శంకర్‌రెడ్డి, రాఘవరెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి బాధాకరం


నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరురూరల్ : తమిళనాడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో పీలేరు మాజీ సర్పంచ్ ఎ.ఎస్. హుమయూన్, ఆయన సోదరుడు ఎ.ఎస్. షాజహాన్ ఇరువురు మృతి చెందడంతోపాటు వార్డు మెంబరు హబీబ్‌బాషా తీవ్రంగా గాయపడడం చాలా బాధకరమని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తిలక్ వీధిలో హుమయూన్, షాజహాన్ మృతదేహాలకు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సతీష్‌రెడ్డి, జెడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, నాయకులు శ్రీనాథరెడ్డి, చక్రధర్, లోకనాథరెడ్డి, జయపాల్‌రెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, నారే వెంకటరమణారెడ్డి, సురేంద్రరెడ్డి, ఉదయ్‌కుమార్, నీళ్ళ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు


మాట్లాడుతున్న డీఎం వెంకటరమణారెడ్డి

మదనపల్లె సిటీ: ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని ఆర్టీసీ–1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక డిపో గ్యారేజీలో గేట్ మీటింగ్ నిర్వహించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం గురించి వివరించారు. టిక్కెట్లు ఎలా ఇవ్వాలి, ఎవరి అనుమతించాలన్న విషయాలను తెలిపారు. గ్యారేజీ నుంచి మంచి కండీషన్ బస్సులు ఇవ్వాలన్నారు. ప్రయాణికులతో మంచిగా మెలగాలన్నారు. ఈపీకె, కెఎంపిఎల్, ఓఆర్ అధికంగా సాధించాలన్నారు. ఇప్పటి వరకు రీజియన్ పరిధిలో మొదటి స్థానం నిలిచిందన్నారు. సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఐ రేవతి, ఎంఎఫ్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టు సాగుపై రైతులకు అవగాహన

పెద్దతిప్పసముద్రం: మండలంలోని రంగసముద్రంలో మంగళవారం పట్టు సాగుపై అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మేరా రేషం- మేరా అభిమాన్ (నా పట్టు, నా అభిమానం) కార్యక్రమంలో భాగంగా డాక్టర్ తిరుపతయ్య సైంటిస్ట్, సీనియర్ శాస్త్రవేత్త పురుషోత్తం,మదనపల్లి సిరికల్చర్ ఏడీ రాంమోహన్, రైతు సేవా కేంద్రం సహాయకులు రామాంజులు పట్టు సాగులో మెలకువలను వివరించారు. సాగు పద్ధతి, తెగుళ్ళ నివారణ, ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే రాయితీ తదితర వివరాలను రైతులకు క్షుణంగా వివరించారు.

మోసం, వెన్నుపోటులో చంద్రబాబు దిట్ట

- ఎన్నికలకు ముందు మొసలి కన్నీళ్లు
- అధికారంలోకి వచ్చాకా వెన్నుపోటు
- డైవర్షన్ రాజకీయాలు బాబుకు వెన్నతో పెట్టిన విద్య
- తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి


పెద్దతిప్పసముద్రంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

పెద్దతిప్పసముద్రం: ఎన్నికలకు ముందు మొసలి కన్నీళ్ళు కార్చడం, అధికారంలోకి వచ్చాకా ప్రజలను మోసం చేసి వెన్నుపోటు పొడవటం, డైవర్షన్ రాజకీయాలు చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మంగళవారం మండలంలోని బూచిపల్లిలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు చేసిన అనంతరం ఆయన మండల కేంద్రంలో పర్యటించారు. ప్రజలు, మహిళలు ఎమ్మెల్యేకు అడుగడుగునా హారతులతో ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వ పరిపాలన తీరు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు తప్పితే ఏ ఒక్క సంక్షేమ పథకం రాలేదని, కరెంటు బిల్లులతో ప్రజలపై పెనుభారం వేసేసారని వాపోయారు. ముసలోళ్ళ ఇళ్ళ వద్దకు బియ్యం రావడం లేదని, డీలర్లు వేలిముద్రలు తీసుకుని పోయి మా కుటుంబ సభ్యులకు స్టోర్ల వద్దకు రప్పించుకుని బియ్యం ఇస్తున్నారని ప్రజలు ఎమ్మెల్యే ఎదుట వాపోయారు. ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం ద్వారా ప్రజలకు సేవలు అందించేందుకు జగనన్న సచివాలయ వ్యవస్థ తీసుకురాగా కూటమి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థనే పూర్తిగా నీరు గార్చేసిందన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగనన్నకే దక్కిందని ధీమా వ్యక్తం చేశారు. అంతేగాక జగనన్న అమలు చేసిన పథకాల కన్నా ఎక్కువ లబ్ధి చేకూరుస్తామని ఇంటింటికీ తిరిగి కూటమి నాయకుల పోటోలు వేసుకుని బాండ్లు పంపిణీ చేసారన్నారు. ఆ బాండ్లలో ఉన్న అంశాలపై ఎవరైనా ప్రశ్నిస్తే , సదరు వ్యక్తులపై అసత్య ప్రచారాలు చేస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తున్న దౌర్భాగ్యస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల కూటమి నాయకుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలు సైతం ఇప్పుడు ముఖం చాటేసి తిరుగుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ప్రజలంతా అర్థం చేసుకోవాలన్నారు. మడమ తిప్పకుండా ఇచ్చిన హామీలను అమలు చేయడం, చరిత్రలో ఎన్నడూ జరగని అభివృద్ధిని తామే చేశామని ధైర్యంగా ప్రజల్లోకి వెళ్ళి చెప్పడం వైఎస్సార్‌సీపీకే సాధ్యమని స్పష్టం చేశారు. ఆయన వెంట ప్రజా ప్రతినిథులు, నాయకులు మహమూద్, కొట్టి మల్లికార్జున, ఉంగరాల శివన్న, పట్టెరిక శోభాశంకర్, డ్రిప్ రమణ, కల్లేగారి మంజు, కేవీ రమణ, సీవీ రమణ, ఖాదర్‌వలి, కార్యం చంద్ర, హరిప్రసాద్, వెంకట్, ఆసిఫ్, సుబ్బిరెడ్డి, కేశవ్, బాబు, మెకానిక్ చంద్ర, మేకల చంద్ర, అయూబ్, ఓబులేసు, గిరీస్వామి, శంకర్‌రెడ్డి, బసిరెడ్డి, కేఎస్ శీనా, నాగార్జునరెడ్డి, వెంకటరెడ్డి, దండు శీనా, నారాయణ, రామిరెడ్డి, ఆనంద్‌రెడ్డి, శివారెడ్డి, మాధవరెడ్డి, చౌడేశ్వర, గిరీష్, రాజన్న,రాజశేఖర్, భాస్కర్‌నాయుడు, ఆనంద్‌రెడ్డి, బావాజాన్, సాదిక్, మహబూబ్‌బాషా, షేర్వా, దీపాల వెంకట్రమణ పాల్గొన్నారు.

మోసాలకు కేరాఫ్..అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్

కురబలకోట: మోసాలకు కేరాఫ్ గానే కాకుండా అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా చంద్రబాబు నిలుస్తున్నారని జిల్లా వైఎస్సార్ సీపీ నాయకులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, ఎంజి. భూదేవి, మదుసూధన్ రెడ్డి, ఆర్సీ ఈశ్వర్ రెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి, కోళ్ల వాసుదేవరెడ్డి, ఎంపీటీసీ ఆనందరెడ్డి, మదార్ సాబ్, అమరనాథరెడ్డి, మాజీ సర్పంచ్ ఎం. సుబ్బారెడ్డి, బండపల్లె కృష్ణారెడ్డి, నౌహీరా, రెడ్డికుమారి, నక్కా రమాదేవి విమర్శించారు. మంగళవారం వారు చింతమాకులపల్లె, నందిరెడ్డిగారిపల్లె, కనసానివారిపల్లె గ్రామాల్లో బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. చంద్రబాబు మోసాల గురించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయక మరో వైపు అబద్దాలతో సీఎం అయిన చంద్రబాబు నైజాన్ని గడప గడపకు చెప్పాలన్నారు. రానున్న కాలం వైఎస్సార్ సీపీదేనన్నారు. మళ్లీ సంక్షేమ రాజ్యం వస్తుందన్నారు. కార్యక్రమంలో సోమిరెడ్డి, గోపి, రమేష్, అమరనాథరెడ్డి, బయ్యారెడ్డి, బాలకృష్ణ, శంకర్, రాజశేఖర్, ఉప సర్పంచ్ సత్యం, మోహన్,భాస్కర్ రెడ్డి, ఎస్‌బీఆర్ భాను, వెంకటరమణ, క్రిష్ణ, కృష్ణారెడ్డి, డాక్టర్ గణేష్, సిద్దల ఉమాదేవి, ఉదయ్ పాల్గొన్నారు.


కనసానివారిపల్లెలో వైఎస్సార్ సీపీ నాయకులు

ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ అక్రమం

- వైఎస్సార్ సీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్
- మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరుకావాలని ప్రత్యేక పూజలు


మిథున్‌రెడ్డికి బెయిల్ రావాలని అమ్మవారికి టెంకాయలు కొట్టి వేడుకుంటున్న నిసార్‌అహ్మద్, నాయకులు, కార్యకర్తలు

మదనపల్లె రూరల్ : వైఎస్సార్ సీపీ లోక్‌సభపక్షనేత, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అరెస్ట్ అక్రమమని, లేని మద్యం స్కామ్‌లో రాజకీయకుట్రతో అనవరంగా ఇరికించారని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త నిసార్‌అహ్మద్ అన్నారు. మంగళవారం అన్నమయ్యజిల్లా వైఎస్సార్ సీపీ చేనేతవిభాగం జిల్లా అధ్యక్షులు శీలంరమేష్ ఆధ్వర్యంలో నీరుగట్టువారిపల్లె చౌడేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఎదుట 108 కొబ్బరికాయలు కొట్టి, మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరుకావాలని చౌడేశ్వరి అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం మీడియా సమావేశంలో నిసార్‌అహ్మద్ మాట్లాడుతూ...ఏపీలో కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలను వేధించడమే లక్ష్యంగా, అక్రమకేసులు బనాయించడమే ధ్యేయంగా ముందుకెళుతోందన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలుపరుస్తూ, రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. అందులో భాగంగానే, ఏ విధమైన ఆధారాలు లేని లిక్కర్ స్కాంలో ఎంపీ మిథున్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. ఏడాది పాలనకే కూటమిప్రభుత్వం ప్రజల్లో అప్రతిష్ట మూటగట్టుకుందని, ప్రజలందరూ చంద్రబాబు పాలనపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దిరెడ్డి కుటుంబానికి ఎప్పటికీ అండగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో తొగట కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ శీలంరమణమ్మ, కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దండు రామాంజులు, మయూరి రఘునాథరెడ్డి, బీరంగిరేవతి, మునిశేఖర్, మధు, కౌన్సిలర్లు ఎం.వి.రమణ, రామిశెట్టి శివయ్య, ఈశ్వర్‌నాయక్, మహేష్‌బాబు, ఆర్టీఏ నూర్, శారదారెడ్డి, వినుతాభాయి, నాగమణి పాల్గొన్నారు.

మిథున్‌రెడ్డి బెయిల్ కోసం పూజలు

కురబలకోట: రాజకీయ కక్షతో అక్రమంగా అరెస్టు చేసిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి వెంటనే బెయిల్ మంజూరు కావాలని కోరుతూ కురబలకోట వైఎస్సార్ సీపీ నాయకులు కోళ్ల వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో నార్లపల్లె గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా నాయకులు ముద్ర దామోదర్ రెడ్డి, తుంగావారిపల్లె చంద్ర, ఎస్‌వీఆర్, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డి విడుదల కావాలని పూజలు


పీలేరు: వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు


రామసముద్రం: మినికిలో పూజలు

పీలేరు : అక్రమ లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి జైలు నుంచి త్వరితగతిన విడుదల కావాలని స్థానిక కడప మార్గంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, యర్రగుంటపల్లె పంచాయతీ మారెంరెడ్డిగారిపల్లి శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 టెంకాయలు చొప్పున కొట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజేష్, ఎంపీటీసీ చెంగల్‌రాయుడు, మాజీ సర్పంచ్ బాలం నరేంద్రరెడ్డి, మాజీ ఎంపీటీసీ భానుప్రకాష్‌రెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, రామిరెడ్డి, గంగిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సదాశివ, సి.వి. రమణ, అశోక్, వికాష్, రత్నమయ్య, విజయ్‌కుమార్, మోహన్, వినోద్ గౌడ్, మోహన్‌బాబు, సహదేవయ్య, రాజశేఖర్, గరుడారెడ్డి, శ్రీరాములురాజు, సహదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ వెంకటేశ్వర స్వామికి పూజలు

రామసముద్రం: ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టు నుంచి విడుదల కావాలని మండలంలో వైఎస్సార్ సీపీ నాయకులు మినికి బండపై వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామికి పూజలు చేసి 101 కొబ్బరికాయలు కొట్టారు. కూటమి ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తూ, వాటిని ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు అక్రమ అరెస్టులు చేయడం చాలా దారుణం అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కేశవరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గెవన్న, మాజీ కన్వీనర్ భాస్కర్ గౌడ్, ఎంపీటీసీ దొడ్డిపల్లి ఆనంద, రెడ్డి శేఖర్, వైస్ ఎంపిపి రమణారెడ్డి, బీసీ సెల్ మండల కన్వీనర్ రెడ్డి వీరే గౌడు, మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణప్ప, సర్పంచ్ జమున, శ్రీనివాసులు రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం

తంబళ్లపల్లె: పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని ఐసీడీఎస్ పీఓ సుజాత తెలిపారు. మంగళవారం ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. తల్లిపాల విశిష్టత గురించి అవగాహన కల్పించేందుకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించాలన్నారు. తల్లిపాల విశిష్టతను వివరించాలన్నారు. పుట్టిన బిడ్డకు ముర్రిపాలు తాపితే వారికి వ్యాధినిరోధక శక్తి పెరిగి ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. బిడ్డకు ఆరు నెలల పాటు ఇవ్వడం మంచిదన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు చంద్రకాంతమ్మ, రమణమ్మ, నాగలక్ష్మి, నౌజీయాబేగం పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రం: అప్పుడే పుట్టిన బిడ్డకు మూడేళ్ళ వయసు వచ్చే వరకు తల్లి పాలు పట్టిస్తే ఎంతో శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రామలక్ష్మమ్మ అన్నారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆమె మండలంలోని పులికల్లు అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలతో సమీక్షించారు. తల్లి పాల విశిష్టతను వివరిస్తూ, మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకుని వైద్యుల సలహాలు పాటించాలని సూచించారు.

బి.కొత్తకోట: తల్లి పాలు బిడ్డకు ఆరోగ్యమని సీడీపీఓ భాగ్యమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని బడికాయలపల్లెలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలలో పోషకాలు ఉండేలా గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.

నేడు ధ్వజస్తంభ ప్రతిష్టాపన

పెద్దతిప్పసముద్రం: మడలంలోని సంపతికోట పంచాయతీ కాసుగమాకులపల్లిలో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో ఈ నెల 6, 7 తేదీలలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ద్వజస్తంభ ప్రతిష్టాపనతో పాటు గంగ పూజ, గణపతి పూజ, రక్షాబంధన, అంకురార్పణ, పూర్ణాహుతి, వేద పారాయణ, సుప్రభాతసేవ, కళ శారాధన, ప్రాణప్రతిష్ట, కుంభాభిషేకం, అన్నదానం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

హుండీ ఆదాయం లెక్కింపు


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న అధికారులు, సిబ్బంది

గుర్రంకొండ: మండలంలోని చెర్లోపల్లెలో వెలసిన రెడ్డెమ్మకొండ ఆలయ హుండీ ఆదాయాన్ని మంగళవారం స్థానిక ఆలయంలో మదనపల్లె దేవదాయశాఖ అధికారి శశికుమార్ ఆధ్వర్యంలో లెక్కించారు. నాలుగు నెలల కాలానికి సంబంధించి మొత్తం రూ. 10,27,285 నగదు, 44.50 గ్రాముల బంగారు, 107 గ్రాముల వెండి కానుకల రూపంలో సమకూరింది. ఈ మొత్తాన్ని వాల్మీకిపురం సప్తగిరి గ్రామీణబ్యాంకులో జమచేస్తామని ఆలయ ఈఓ మంజుల తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది బాలకృష్ణ, మహేష్, వెంకటరమణ, అర్చకులు, మహిళాసేవకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

బి.కొత్తకోట: మదనపల్లెలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బి.కొత్తకోట వైఎస్సార్‌సీపీ నాయకుడు నక్కా మహేష్ తండ్రి నక్కా వెంకటరమణను మంగళవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన చికిత్సపొందారు. సోమవారం ఉన్నట్టుండి ఆరోగ్య సమస్య తలెత్తడంతో ఆస్పత్రిలో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. పరామర్శించిన ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలి


మాట్లాడుతున్న ఏడీఏ వై.వి. రమణరావు

పీలేరు రూరల్ : ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు ఆసక్తి చూపాలని ఏడీఏ వై.వి. రమణ రావు అన్నారు. మంగళవారం దొడ్డిపల్లె రైతు సేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయ మౌలిక విధానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ ఆధారిత ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఘన జీవనామృతం, ద్రవ జీవనామృతం, బీజామృతం, వివిద రకాల కషాయాలను గురించి తయారు చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివశంకర్, డాక్టర్ పవన్ కుమార్, సుభాషిని, సుబ్బరామయ్య, పీలేరు, కేవీపల్లె ఏవోలు రమాదేవి, మాధవి, కరుణాకర్, అల్తాఫ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై టీ తాగుతూ చర్చించుకుందాం

– ఏపీజీఏ జిల్లా కార్యదర్శి గురుప్రసాద్


ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతున్న నాయకులు

మదనపల్లె రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్.సూర్యనారాయణ, నూతనంగా టీ తాగుతూ చర్చించుకుందాం కార్యక్రమాన్ని ప్రారంభించారని ఏపీజీఏ జిల్లా కార్యదర్శి గురుప్రసాద్ తెలిపారు. టీ తాగుతూ చర్చించుకుందాం కార్యక్రమాన్ని ఆగస్ట్ 5 నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరపాలన్న రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ కార్యాలయంలో నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి గురుప్రసాద్ మాట్లాడుతూ...రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినప్పటికీ ఉద్యోగుల సమస్యలపై స్పందించకపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు సుమారు 25వేల కోట్లు ప్రభుత్వం బకాయి ఉందన్నారు. ఈ మొత్తాన్ని ఎలా తీరుస్తారో అర్థం కావడం లేదన్నారు. గడిచిన ఐదేళ్ల కాలంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి సత్వరమే ఉద్యోగుల బకాయి చెల్లింపులకు మార్గం సుగమం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యులు ఉమాశంకర్, యుగంధర్, ధర్మయ్య, కిరణ్, చలపతి, కల్యాణ్‌కుమార్, అహ్మద్ బాషా, జీహెచ్.ప్రసాద్, బయన్న, ప్రవీణ్, దాము, గణేష్, పద్మజ, సంధ్యారాణి, చాముండేశ్వరి, శోభ, గోవిందు, శ్యామ్, హరి, రెడ్డెప్ప, బాబు, రమణ తదితరులు పాల్గొన్నారు.

డ్రిప్ ఇరిగేషన్‌తోనే సాగునీటి సద్వినియోగం


డ్రిప్ పరికరాల వినియోగం గురించి వివరిస్తున్న లక్ష్మీప్రసన్న

తంబళ్లపల్లె: డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులతో సాగు చేస్తే సాగునీటి వినియోగం సద్వినియోగమవతుందని జిల్లా సూక్ష్మనీటి సాగు అధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. మండలంలోని ఏటిగడ్డతాండాలో మంగళవారం మైక్రోఇరిగేషన్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రిప్ ఇరిగేషన్‌తో తక్కువ నీటితో ఎక్కువ సాగు చేసుకోవచ్చునని అధిక దిగుబడి సాధించి లబ్ధిపొందవచ్చునన్నారు. ఇందుకు ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై పరికరాలు అందజేస్తుందన్నారు. 5 ఎకరాలలోపు ఎస్సీ,ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీ, ఓసి, బీసీలకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్, స్ప్రింకర్లు అందజేస్తారన్నారు. కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో ఆధార్, పట్టాపాసు బుక్కు, వన్‌బి జిరాక్సు కాపీలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం క్షేత్ర స్థాయిలో డ్రిప్ పరికరాల వినియోగంపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఎంఐడీసీ హరినారాయణ, ఎంఐఏఓ వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

గంజాయి మత్తుకు బానిసలు కావద్దు


మాట్లాడుతున్న ఎస్ఐ రఘురామ్

గుర్రంకొండ: గంజాయి మత్తుకు విద్యార్థులు బానిసలు కావద్దని ఎస్ఐ రఘురామ్ అన్నారు. మంగళవారం స్థానిక తెలుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తుపదార్థాల వినియోగం– వాటి అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రమశిక్షణతో నడుచకోవాలన్నారు. మత్తుపదార్థాలకు బానిసలైతే జీవితాలు నాశనం కావడమే కాకుండా భవిష్యత్తు అంధకారంగా మారుతుందన్నారు. ప్రస్తుతం మత్తు పదార్థాల వినియోగిస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఇంటర్మీయట్ స్థాయిలో ర్యాగింగ్ పెనుభూతమన్నారు.ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. వీటిని ఎవ్వరూ ప్రోత్సహించకూడదన్నారు. ప్రిన్సిపల్ కమలాకర్, లెక్చరర్ జమీర్, సిబ్బంది పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న ఏస్ అకాడమి డైరెక్టర్ అర్జున్‌భాభ్రా

మదనపల్లె సిటీ: కెరీర్ గైడెన్స్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఏస్ అకాడమి డైరెక్టర్ అర్జున్‌భాభ్రా అన్నారు. మంగళవారం చిత్తూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గేట్ పరీక్ష ద్వారా ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు, రీసెర్చ్ రంగంలో విద్యార్థులకు లభించే ఉద్యోగాలు గురించి తెలియజేశారు. కాలేజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు నాలుగేళ్లలో ఏ మార్గాన్ని ఎంచుకోవాలో నిర్ణయించుకునే సమయమన్నారు. మార్కెట్‌లో ఉద్యోగ అవకాశాలు రోజు రోజుకు మారుతున్నాయని, ఇందుకు అనుగుణంగా టెక్నాలజీ, ఏఐ, డేటా సైన్స్,సైబర్ సెక్యూరిటీ వంటి విభాగాలు నూతన అవకాశాలు వస్తున్నాయన్నారు. గేట్ ద్వారా ఉన్నత విద్య, యూపీఎస్సీ పరీక్షలు, విదేశీవిద్య వంటివి ఆలోచించదగ్గ కెరీర్‌మార్గాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు, హెచ్ఓడి వరప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల భారం మోపొద్దు

మదనపల్లె: ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపడాన్ని నిరసిస్తూ మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఏడాది కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ విద్యుత్ చార్జీల భారం ఆపాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏడాది పాలనలో ప్రజలకు ప్రయోజనం కలిగే కార్యక్రమాలు అమలు చేయలేదని, హామీలను విస్మరించారని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాంబశివ, శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వచ్చాక విద్యుత్‌చార్జీలు పెంచమని, వీలైనంత తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు..ఇప్పుడు అధిక భారం మోపి వినియోగదారులను నిలువుదోపిడీ చేస్తారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి హరినాథ్, మదనపల్లె కార్యదర్శి ముబారక్, పట్టణ కార్యదర్శి తిరుమల, చలపతినాయుడు, మాధవకుమార్, నరసింహ, జయబాబు, నవీన్, నాగరాజు, రాధ, గంగులప్ప, దేవా, బక్షు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల భారానికి నిరసనగా ధర్నా

బి.కొత్తకోట: కూటమి ప్రభుత్వం విద్యుత్ ట్రూఅప్ చార్జీల భారాన్ని వినియోగదారులపై మోపడాన్ని నిరసిస్తూ మంగళవారం ఏఐటీయూసీ శ్రేణులు స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. చార్జీల భారం వద్దంటూ నినాదాలు చేశారు. ఎన్నికల్లో చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడెలా పెంచుతారంటూ నిరసన వ్యక్తం చేశారు. జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీం బాషా, నియోజకవర్గ అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి , బాలకృష్ణ, గఫూర్, కృష్ణమూర్తి, మహబూబ్‌బాషా, నాసిర్, అంజి, నారాయణ, వెంకటరమణ, లక్ష్మీనారాయణ, సాదిక్, వెంకటేష్ పాల్గొన్నారు.

జర్నలిస్ట్‌ల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

- సబ్ కలెక్టరేట్ డీఏఓ నిర్మలాదేవికి వినతిపత్రం అందజేత


సబ్ కలెక్టరేట్ డీఏఓ నిర్మలాదేవికి వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టులు

మదనపల్లె రూరల్ : రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు వెంటనే మంజూరు చేయడంతో పాటు జర్నలిస్టుల పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యులు బండపల్లె అక్కులప్ప డిమాండ్ చేశారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జర్నలిస్ట్స్ డిమాండ్స్ డేలో భాగంగా మంగళవారం మదనపల్లె ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టరేట్ డీఏఓ నిర్మలాదేవికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బండపల్లె అక్కులప్ప మీడియాతో మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్లు జారీచేయడంలో అనవసర జాప్యం చేస్తోందన్నారు. దీంతో పలు సదుపాయాలను పొందలేకపోతున్నారన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్‌కార్డు పథకంలోని లోటుపాట్లను సవరించి, స్కీం అమలులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ఒక త్రైపాక్షిక పర్యవేక్షక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పలు రాష్ట్రాల్లో అమలుచేస్తున్న పాత్రికేయ పింఛను పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించాలన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ఎన్నికల హామీని నిలుపుకోవాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి వంశీధర్, మాజీ ఉపాధ్యక్షులు షామీర్, ట్రెజరర్ కుర్రా శ్రీధర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రమేష్, గౌరవాధ్యక్షులు జీ.వి.శివారెడ్డి, ఆకుల కిరణ్‌కుమార్, జానం శ్రీనివాసులు, వి.విశ్వనాథ్‌రాజు, సీతారాం బాబు, శివకుమార్, ప్రసాద్, శ్రీనివాసులు, లోకేష్, రామచంద్ర, రామకృష్ణ, కిరణ్, శ్రీనివాసులు, గుణశేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

బి.కొత్తకోట: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జర్నలిస్ట్ డేగా మంగళవారం స్థానిక ఆర్ఎస్‌డీటీ బాలాజీకి జర్నలిస్టులు వినతిపత్రం అందించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, పక్కా గృహాల మంజూరు, ఆరోగ్య బీమా పథకం, మాజీ జర్నలిస్టులకు పింఛన్ల సౌకర్యం కల్పించాలని విన్నవించారు. దశాబ్దాలుగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావడంలేదని, ప్రభుత్వం సమస్యలపై స్పందించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టులు చిట్టా రామకృష్ణారెడ్డి, గోపి, మనోహర, మొబిద్, విశ్వనాథరెడ్డి, శంకర్‌రెడ్డి, అమర పాల్గొన్నారు.